
నిజాంపేట : గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు


మెదక్ అర్బన్ : ఎస్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ రోహిణిప్రియదర్శిని, పోలీసులు


శివ్వంపేట : గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ కల్లూరి హరికృష్ణ


నర్సాపూర్‌లో గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


చిలిపిచెడ్‌లో నివాళులర్పిస్తున్న సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీదుర్గారెడ్డి

# మహాత్ముడి అడుగు జాడల్లో నడవాలి


మెదక్ అర్బన్ : రాందాస్ చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. సోమవారం జాతిపిత జయంతి సందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నివాళులర్పించారు. నర్సాపూర్ పట్టణంలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే మదన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెదక్‌లో జూనియర్ కాలేజీ గ్రౌండ్ నుంచి ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని అదనపు కలెక్టర్ రమేశ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌తో కలిసి ఆమె ఆవిష్కరించారు. గాంధీ ఆయశాయాలను అనుసరిస్తూ అహింసా పద్ధతిలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎస్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింసా మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు.

-మెదక్ జిల్లా నెట్ వర్క్, అక్టోబర్ 2


చేగుంటలోని మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్


చిలిపిచెడ్ : అంతారంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు


పెద్దశంకరంపేటలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు


వెల్దుర్తి ఎంపీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ స్వరూపా నరేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు


రామాయంపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్